# క్రొత్త నిబంధనలోని మతపరమైన కర్మ, గ్రహింపు

''విశ్వాసములేకుండ దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము; దేవునియొద్దకు వచ్చువాడు ఆయనయున్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెనుగదా'' (హెబ్రీ. 11:6).

పాత నిబంధనలోను క్రొత్త నిబంధనలోను దేవుని చిత్తానికి మానవ ప్రత్యుత్తరాన్ని పాలించే అయిదు సూత్రాలున్నాయి:

(1) మానవ యోగ్యతకు సంబంధించిన కార్యం లేకుండగనే ఒక వ్యక్తి యొక్క విశ్వాసాన్ని ఆధారం చేసికొని దీవెన అనుగ్రహింపబడవచ్చు (మత్తయి 9:27-30).

(2) గుడ్డి విధేయతను కోరి అంటే, గ్రహింపులేని కార్యమో లేక దీవెనయందలి విశ్వాసమో లేని విధేయతను ఆధారం చేసికొని దీవెన అనుగ్రహింపబడవచ్చు (అపొ. 3:4).

(3) ఫలితాన్ని సాధించడానికి విశ్వాసాన్ని ఆధారం చేసికొని జరిగించే కార్యాన్ని బట్టి దీవెన అనుగ్రహింపబడవచ్చు. లోకాన్ని జయించడం (కోరబడిన మానవ క్రియకు ఫలితం) యేసునందలి విశ్వాసం యొక్క ఫలితమైయుంది (1 యోహాను 5:4, 5).

(4) జరిగించే కార్యానికీ వచ్చే ఫలితానికీ తార్కికంగా ఎరుగగలిగిన ఏ సంబంధం లేకుండ విశ్వాసాన్ని ఆధారం చేసికొని దీవెన అనుగ్రహింపబడవచ్చు (యోహాను 9:1-7).

(5) విశ్వాసమున్నవారికిగాక యితరులకు దీవెన అనుగ్రహింపబడవచ్చు (మత్తయి 9:1-7).

గనుక, బాప్తిస్మం అనేది వీటిలో ఒక సూత్రంచే పాలింపబడుతూ ఉండాలి.

## విశ్వాసము - గుడ్డి విధేయత

ఒక ఆజ్ఞకు కనుపరచే గుడ్డి విధేయతకు దేవునియందలి విశ్వాసాన్ని ఆధారం చేసికొని జరిగించే కార్యంకంటె వేరైన గ్రహింపు, భావన కోరబడుతుంది. గుడ్డి విధేయతకు ఆజ్ఞాపింపబడిందేదో దాని గ్రహింపు మాత్రమే కోరబడుతుంది, విశ్వాసానికైతే ఆజ్ఞాపింపబడిందేమో, పొందే లాభమేమో, దీవెనేమో లేక ఆజ్ఞతో జతకూడియున్న హెచ్చరికేమో అనే గ్రహింపు ఉండాలి. పలాన కార్యమే ఎందుకు కోరబడిందో, ఎదురు చూడబడే ఫలితానికి దానికి ఉండే తార్కిక సంబంధమేమో విశ్వసించిన వ్యక్తి గ్రహించనవసరం లేదు. ఆజ్ఞకు సరిగా విధేయత చూపగలిగినంత విశ్వాసం మాత్రమే అతనికి అవసరం, కార్యానికి మించి, ఒకదానియందు విశ్వాసముండడం. లేకుంటే, ఆ కార్యం కేవలం గుడ్డి విధేయతయైయుంటుంది. వాగ్దానంతో కూడిన ఆజ్ఞకు వాగ్దానం చేయబడిందేదో దాన్ని గ్రహించడం మాత్రమే గాకుండ, తాను వాగ్దానం చేసిన దానిని నెరవేర్చే దేవునియందును విశ్వాసముండాలి.

తన కుమారుడైన ఇస్సాకును బలిగా అర్పించవలెనని దేవుడు అబ్రాహామునకు యిచ్చిన ఆజ్ఞ గ్రహింపు అవసరం లేని విశ్వాసపు కార్యమని, కేవలం గుడ్డి విధేయతయేనని ఒకడు ఆక్షేపణ తెలుపవచ్చు. అది సత్యం కాదు. ఎందుకంటే, అబ్రాహాముతో తనకున్న నిబంధన ఇస్సాకుద్వారా నెరవేర్చుదునని దేవుడు వాగ్దానం చేశాడు (ఆది. 17:17-19). అబ్రాహాము గ్రహించి ఆ వాగ్దానమందు నమ్మికయుంచాడు (హెబ్రీ 11:17-19). ఇస్సాకును చంపడం ఆ వాగ్దానాన్ని నిరర్థకం చేసినట్టు కన్పిస్తుంది గనుక, అతడు చేయ కోరబడిన కార్యం, దేవుడు చేసిన వాగ్దానం యొక్క గ్రహింపును ఆధారం చేసికొన్న విశ్వాసపు పరీక్షయైయుంటుంది.

ఆజ్ఞతో జత చేయబడిన వాగ్దానం యొక్క గ్రహింపును విశ్వాసం కోరడం మాత్రమేగాక, సరియైన ఉద్దేశం కొరకు కార్యాన్ని జరిగించవలసిందిగా అది కోరుతుంది. గుడ్డి విధేయతకు ఈ రెండూ అవసరముండదు.

## క్రొత్త నిబంధన ఉదాహరణలు

పేతురు యోహానులు దేవాలయంలోనికి వెళ్లుతున్నప్పుడు, నలభై ఏండ్లనుండి కుంటివాడైయున్న ఒక బిక్షగాన్ని కలిసికొన్నారు (అపొ. 3:2; 4:22). యేసుక్రీస్తు యొక్క శక్తివలన వారు ఆ కుంటివానిని బాగుచేశారు (అపొ. 4:10). ఒకవైపు గుడ్డి విశ్వాసం, మరోవైపు విశ్వాసపు ప్రత్యుత్తరం అనే రెండును ఈ సంఘటనలో కన్పిస్తాయి. ''మావైపు తేరి చూడుమని'' పేతురు అన్నాడు (అపొ. 3:4), ఈ ఆజ్ఞకు సమ్మతించి జరిగించే పనికి, తానెందుకు చూడాలని కోరబడ్డాడో దాన్ని గ్రహించనవసరం లేదు, వాగ్దానం చేయబడిన దీవెన, (లేక) సరియైన ఉద్దేశం కూడా అవసరముండదు – గుడ్డి విశ్వాసమే.

వాస్తవానికి, ఆ మనుష్యుడు వారివైపు తప్పు కారణం కొరకు చూచాడు. ''వారి యొద్ద ఏమైనా దొరుకునేమో'' (అతడు దేన్ని అడుక్కొంటున్నాడో, ఆ ధర్మం కొరకు చూచాడు, అపొ. 3:5). ఏదియెలాగున్నా, ''మా వైపు చూడమని'' పేతురు చెప్పినప్పుడు గుడ్డి విశ్వాసముతో అతడు విధేయత చూపాడు.

పేతురు యోహానులచే యివ్వబడిన తరువాత ఆజ్ఞ, ఎలాగైనా, గుడ్డి విశ్వాసంకంటె ఎక్కువ కోరుతుంది. ఎందుకంటే, అందులో దీవెన మాత్రమే గుప్తం చేయబడక, గ్రహింపును, విశ్వాసాన్ని అది కోరుతుంది. తాను నడువలేడని ఆ మనిషికి తెలుసు; అది దాదాపు నలభై సంవత్సరాలనుండి అతడెరిగిందే (అపొ. 4:22). నడవాలనే కృషికి విధేయత మాత్రమేగాక యేసునందలి విశ్వాసంకూడా అవసరమైయుంది. ఆయన నామముననే అతడు నడిచేలా ఆజ్ఞాపించబడ్డాడు (అపొ. 3:6).

ఆ ఆజ్ఞలో ఏమి వాగ్దానం చేయబడిందో అతడు గ్రహించకపోయినట్లయితే, ఆ ఆజ్ఞయందు విశ్వాసంతో అతడు కార్యం జరిగించేవాడు కాడు. గుడ్డి విధేయత మాత్రమే అతనికి గతియైయుండేదే. యేసు నామమున నడవడానికి సామర్థ్యం కలుగుతుందని అతడు గ్రహించినందున, యేసు నామమున తాను నడువగలనని విశ్వసించి, విశ్వాసముతో క్రియ జరిగించగలిగాడు (అపొ. 3:16). దేవుడు మాత్రమే చూడగల ఈ విశ్వాసం, నరుడు కేవలం ఊహించగలడేగాని, అది అతనికి పని చేసేలా మనస్సును కలిగించింది; దీనినాధారం చేసికొని

దేవుడతని స్వస్థపరచాడు. ఈలాటి విశ్వాసం అతనికి లేకున్నట్టయితే, దేవుడతని స్వస్థపరచేవాడు కాడు. అద్భుతాలన్నిటికి విశ్వాసం అవసరముండదు, కాని అద్భుతం జరిగించాలని ఒక వ్యక్తి గ్రహించినా, విశ్వాసం లోపించినట్టయితే, ఆ అద్భుతం చేయబడదు (మత్తయి 13:58).

## ఫలితమందలి విశ్వాసం

పాత, క్రొత్త నిబంధనలనే రెండింటిలోను, తన శక్తియందును, ఆయన వాగ్దానం చేసిన దీవెనయందును ఆధారపడిన విశ్వాసాన్ని బట్టి దేవుడు దీవెనను వాగ్దానం చేసినప్పుడు, ఆ దీవెనను ఆయన ప్రసాదించక ముందు విశ్వాసం మరియు విధేయతలనేవాటిని ఆయన ఆశించాడు.

యేసు యొక్క స్వంత ప్రాంతంలో జనుల యొక్క అవిశ్వాసంవలన ఆయన అనేక అద్భుతాలు చేయలేదు (మత్తయి 13:58). తన ఆజ్ఞకు జనులు భౌతికంగా ప్రత్యుత్తరమిచ్చినా, వారి అవిశ్వాసంవలన ఏ అద్భుతం చేయబడేది కాదని దాని భావం. కొన్ని సందర్భాల్లో, వారు చేసింది ఏమీ లేకపోయినా, తనయందలి వారి విశ్వాసంవలన యేసు రోగులను బాగుచేశాడు (మత్తయి 9:27-29). ఇంకా కొందరితో, వారు స్వస్థపరచబడక ముందు క్రియ చేయవలసినదిగా వారిని కోరాడు (యోహాను 9:1-7), వారి ప్రియుల యొక్క విశ్వాసాన్ని బట్టి మరికొందరిని బాగుచేశాడు (మత్తయి 9:1-7).

విశ్వాసము, తగిన విధేయత కోరబడినదానిపై యివ్వబడే దీవెనకు విధేయత మాత్రమే గాక, గ్రహించిన వాగ్దానాన్ని దేవుడు నెరవేర్చుతాడనే విశ్వాసం కూడా కావాలి. ఇది సత్యం కానట్టయితే, అప్పుడు విశ్వాసం అవసరముండదు, ఎందుకంటే, దేవుడు ఏమి వాగ్దానం చేశాడో గ్రహించ నప్పుడు, ఆయన తన వాగ్దానాన్ని నెరవేర్చుతాడనే విశ్వాసం ఒక వ్యక్తికి ఎలా ఉంటుంది? దేవుడు ''ఏమి వాగ్దానం చేశాడో దాన్ని సంపూర్ణంగా నెరవేర్చగలడని'' అబ్రాహాం పూర్ణంగా నమ్మినట్టు పౌలు అంటాడు (రోమా 4:20, 21). విశ్వాసంలో విధేయత మాత్రమేగాక తాను వాగ్దానం చేసింది దేవుడు నెరవేర్చగలడు. ఆయన దాన్ని జరిగింప యిచ్ఛయించువాడనే నమ్మిక చేర్చబడియున్నాయి (మత్తయి 9:28).

## భావం, ఉద్దేశం, కార్యం

సరియైన కార్యం తగిన భావం, ఉద్దేశం అనేవాటిచే అనుసరింపబడాలని యేసూ ఆయన అపొస్తలులునూ స్పష్టంగా బోధించారు. కేవలం సరియైన కార్యమేగాని, తగిన ఉద్దేశం, లేక భావాలు వాటంతట అవే దేవునికి అంగీకారమైయుండవు.

### నీతిగల కార్యాలు

తప్పు ఉద్దేశంతో జరిగించే నీతి కార్యాలు దేవునిచే ఏ బహుమానమును పొందనేరవని యేసు బోధించాడు. ఆయన యిలా అన్నాడు: ''మనుష్యులకు కనబడవలెనని వారియెదుట మీ నీతి కార్యము చేయకుండ జాగ్రత్తపడుడి; లేని యెడల పరలోకమందున్న మీ తండ్రియొద్ద మీరు ఫలము పొందరు'' (మత్తయి 6:1). నీతి కార్యాలు దేవునిచే కోరబడినవే (అపొ. 10:35); అయినా, సరియైన ఉద్దేశం లేకుండ నీతి కార్యలు జరపడం దేవునికి అంగీకారం కాదు. ఆయన

కార్యాన్ని ఎంతగా కోరుతున్నారో, ఉద్దేశమందు, కోర్కెయందును ఆయన అంతే అభిలాష కలిగి ఉన్నారు

హింసను సహించడం. సరియైన కారణాన్నిబట్టి ఒకడు హింసింపబడినట్టయితే, అలాటి హింస దేవునికి అంగీకారమే (మత్తయి 5:10). మనుష్యులలో ఘనతను పొందాలని కొందరు హింసను కోరారు, తప్పుడు ఉద్దేశం కొరకు ఒకడు కాల్చబడడానికి తన శరీరాన్ని అప్పగించినా, దానివలన ప్రయోజనంలేదు (1 కొరింథీ. 13:3). కార్యంలో దేవుడు ఎంత అభిలాష కలిగి యున్నాడో, ఉద్దేశమందును అంతే అభిలాషను కలిగియున్నాడు.

ఇచ్చుట. పేదలకు సహాయం చేయుడని దేవుడు తన అనుచరులను ఆదేశించాడు (గలతీ. 2:10). తప్పు ఉద్దేశంకొరకు యిచ్చేవారు పేదలకు సహాయం చేయవచ్చు, కాని వారు దేవుని వద్దనుండి ఏ బహుమానాన్నీ పొందనేరరు (మత్తయి 6:2-4; 1 కొరింథీ. 13:3).

''పుచ్చుకొనుట కంటె యిచ్చుట ధన్యత'' అని యేసు చెప్పినట్లు కోట్ చేసాడు (అపొ. 20:35). ఇచ్చే దేవునిలా (యోహాను 3:16), మనకు మాదిరియైయున్న ఆయన కుమారునిలా మారడానికి యిచ్చుట అనేది క్రైస్తవుని యొక్క ప్రాథమిక ప్రత్యుత్తరమైయుంటుంది (గలతీ. 2:20). ''సణుగుతూగాని, బలవంతంగా గాని'' దేవుడు ఆజ్ఞాపించాడని గాని ఇవ్వడాన్ని ఆయన కోరుకోలేదు (2 కొరింథీ. 9:7). దేవుని దృష్టిలో, ఆ పని జరిగించేవాని పక్షంగా సరియైన ఉద్దేశం దాన్ని వెంబడించనట్లయితే అది కేవలం వ్యర్థమైన కార్యమే అయ్యుంటుంది.

ప్రార్థన, ఉపవాసం. ఉపవాసముండి ప్రార్థించేవారికి సరియైన ఉద్దేశముండాలని దేవుడు ఆశిస్తాడు (మత్తయి 6:5-7, 16-18). మనుష్యులకు కనబడాలని చేసే ప్రార్థనను, ఉపవాసాన్ని దేవుడు నిరాకరిస్తాడు (మత్తయి 6:5-7). సరియైన ఉద్దేశంలేని కార్యం దేవునికి అంగీకారం కాదు.

ఉపదేశం. ఇతరులకు ఉపదేశం చేయాలని దేవుడు తన అనుచరులను కోరుతున్నాడు (2 తిమోతి 2:2). సరియైన ఉద్దేశం లేకపోయినా, సరిగా చేయబడే ఉపదేశం ఆయనకు అంగీకారమై ఉంటుంది (ఫిలిప్పీ. 1:15-18). ఏది సరియైనదో దాన్ని ఉపదేశించియు, సరియైన ఉద్దేశం లేని వ్యక్తి దేవునికి అంగీకారమై ఉండడు (1 కొరింథీ. 9:16, 17). కార్యం సరియైనదే కావచ్చు, గాని దాని ఉద్దేశం తప్పుడుదైనప్పుడు, ఆ కార్యం దేవునికి అంగీకారం కాదు.

పాడుట: పాడడమనేది దేవుని ఆజ్ఞయైయుంది (ఎఫెసీ. 5:19; కొలస్సీ. 3:16); అయినా, కేవలం దేవుడు ఆజ్ఞాపించారని పాడడం సరిపోదు. పాడటంతోపాటు, ప్రభువునకు హృదయంతో గానం చేయాలని దేవుడు కోరుతున్నాడు (ఎఫెసీ. 5:19). పాడటం దేవునికి అంగీకారంగా ఉండాలంటే దానిలో సరియైన ఉద్దేశం కూడా ఉండాలి.

ప్రభురాత్రి భోజనం: ప్రభురాత్రి భోజనమనేది దేవుడిచ్చిన మరొక ఆజ్ఞయై ఉంది. (1 కొరింథీ. 11:23-26). ప్రభురాత్రి భోజనాన్ని చేసే క్రైస్తవులను, ''మీరు దీన్ని ఎందుకు చేస్తున్నారు?'' అని అడుగవచ్చు.

''ఈ రొట్టెను తిని ఈ పాత్రలోనిది త్రాగుమని దేవుడు నా కాజ్ఞాపించాడని'' అతడు చెప్పవచ్చు.

''తిని త్రాగడంలో ఉద్దేశమేమి?'' అని మనం అడుగవచ్చు.

''తిని త్రాగమని దేవుడు ఆజ్ఞాపించాడు'' అనేది జవాబై ఉండొచ్చు.

''తిని త్రాగడంలో ఉద్దేశమేమీ లేదా?'' అని మనం మరల అడుగవచ్చు.

''ఉద్దేశం నాకు తెలియదు. నాకు తెలిసిందంతా దేవుడు ఆజ్ఞాపించారు నేను దాన్ని చేస్తున్నాను'' అనే జవాబు రావచ్చు.

అలాటిది గుడ్డి విధేయతయై - రొట్టెకును యేసు దేహానికిని, పాత్రకును యేసు రక్తానికిని మధ్యగల సంబంధం గ్రహించనిదైయుండవచ్చు.

కార్యం సరియైనదే, కాని దాని ఉద్దేశం, భావన తప్పుడుదే. కార్యం దానంతట అదే సరిపోయింది కాదు. ఎందుకంటే, దేవునికి అంగీకారంగా ఉండాలంటే ఆ కార్యం యొక్క ఉద్దేశమును, భావనయు సరిగా ఉండాలి (1 కొరింథీ. 11:27-31).

### భావం, ఉద్దేశం:

అనేక సందర్భాలలో ఒక కార్యానికి గల ఉద్దేశం ఆ కార్యం తప్పో రైటో నిర్ణయిస్తుంది. భావం (తాత్పర్యం) తప్పైనప్పుడు కొన్ని విషయాలు తప్పై ఉంటాయి; భావంతో నిమిత్తం లేకుండగనే, వ్యభిచారం, త్రాగుడు అనేవి తమలో తామే తప్పైయుంటాయి.

''ఒక స్త్రీని మోహపుచూపుతో చూచు ప్రతివాడు అప్పుడే తన హృదయములో ఆమెతో వ్యభిచారము చేసినవాడగునని'' ప్రభువైన యేసు తెలిపారు (మత్తయి 5:28). ఒక స్త్రీని చూస్తేనే హృదయంలో వ్యభిచారం చేసినట్టు అని యేసు అనలేదు, దురుద్దేశం లేకుండా చూచినప్పుడు అది హృదయంలో వ్యభిచరించడం కాదు. మోహంతో ఒక స్త్రీని చూచేవాడు, తన కామ సంతృప్తికై ఆమెను కోరేవాడు మాత్రమే హృదయంలో ఆమెతో వ్యభిచారం చేసినవాడైయుంటాడు. చూడడమనే కార్యం తప్పుకాదు, ఒప్పుకాదు. ఉద్దేశమే దానిలో వ్యత్యాసాన్ని కనుపర్చుతుంది.

కార్యాన్ని చేసే వ్యక్తికి గల ఉద్దేశాన్నిబట్టి అవి తప్పుగాని, రైటుగాని అయ్యుంటాయ్. ఆయన దేన్ని ఆజ్ఞాపించారో దాన్ని చేయడం ద్వారా దేవునికి విధేయత చూపడం ముఖ్యమే కాని, అలాటి విధేయతయే చాలదు. సరియైన ఉద్దేశం కొరకు చూపే విధేయతనే దేవుడు అంగీకరిస్తాడు.

## ముగింపు

క్రొత్త నిబంధనలో, విశ్వాసం మీద ఆధారపడిన ప్రతి కార్యాన్ని సరియైన గ్రహింపు, భావం, ఉద్దేశం వెంబడించాలని దేవుడు కోరుతున్నాడు. సరియైన గ్రహింపు, ఉద్దేశం కలిగియుండి, అది లేక ఒక కార్యాన్ని కోరినట్టయితే, ఆయన కేవలం గుడ్డి విధేయతనే కోరియున్నారుగాని, దీవెనయందలి విశ్వాసానికి సంబంధించింది కోరలేదన్నమాట. విధేయతతో కూడిన విశ్వాసం (రోమా 1:5; ఎఫెసీ. 2:8; హెబ్రీ. 5:9) రక్షణకు ఆధారమైయుంది, అందులో గ్రహింపు, దేవుని వాగ్దానమందలి విశ్వాసం చేర్చబడి ఉంటుంది. అలా కానట్టయితే, విధేయత అనేది దేవుని వాగ్దానమందలి విశ్వాసానికి చెందిన కార్యంకాదు; అది కేవలం గుడ్డి విధేయతాకార్యమే. సరియైన గ్రహింపు, భావన, ఉద్దేశం లేనట్టి గుడ్డి విశ్వాసపు కార్యాలే దేవునికి అంగీకారమైయుంటాయని నమ్మేవారు, అలాటి కార్యాలు రక్షణను తెస్తాయని వారు ఊహించక ముందు, క్రొత్త నిబంధనలో అలాటి భావంగల ఉదాహరణలు లేక ప్రతిపాదనలున్నట్టు కనుక్కోవాలి.

విశ్వాసం యొక్క సూత్రం ఈ క్రింది వాటితో కూడి ఉంటుంది:

(1) చేసిన వాగ్దానం ఏమిటో ఒకడు గ్రహించియుండాలి. దేవుని వాక్యం వినడంవలన విశ్వాసం కలుగుతుంది (రోమా 10:17), గ్రహింపు అందులో గుప్తం చేయబడింది.

(2) తానేమి వాగ్దానం చేశాడో, దేవుడు దాన్ని నెరవేర్చగలడని ఒకడు నమ్మాలి. ''ఆయన వాగ్దానము చేసినదానిని నెరవేర్చుటకు సమర్థుడని రూఢిగా విశ్వసించి'' (రోమా 4:21)నట్లు పౌలు అబ్రాహామును గూర్చి వ్రాశాడు.

(3) వాగ్దానం చేసినవాడు నమ్మదగినవాడని ఒకడు నమ్మాలి. దేవునియందు శారాకున్న విశ్వాసాన్ని గూర్చి యిలా వ్రాయబడియుంది, ''... వాగ్దానము చేసినవాడు నమ్మదగినవాడని యెంచుకొనెను'' (హెబ్రీ. 11:11).

(4) కోరబడిన కార్యానికిని, ఆశపడే మేలుకును మధ్య తార్కిక సంబంధమేమీ ఉండనవసరంలేదు. వారి కార్యానికి, యెరికో గోడలు కూలిపోవడానికి ఇశ్రాయేలీయులు ఎలాటి తార్కిక బాంధవ్యాన్నీ కనుగొనలేకపోయారు. దేవునియందు వారికున్న విశ్వాసాన్నిబట్టి, వారు ప్రదక్షిణం చేశారు, కేకలు వేశారు, పొట్టేళ్ల కొమ్ములను ఊదారు. వెలి చూపువలనగాక, దేవునియందలి విశ్వాసాన్నిబట్టి వారు కార్యాన్ని జరిగించారు (హెబ్రీ. 11:30; 2 కొరింథీ. 5:7).

(5) వ్యక్తిగత సాధనయందు గాక, దేవుడు దేన్ని జరిగించగలరో దానియందు విశ్వాస ముంచడం. ''తాను వాగ్దానం చేసింది దేవుడు నెరవేర్చగలడని అబ్రాహాం నమ్మాడు'' (రోమా 4:21). తమ శక్తియందు గాక, పట్టణపు ప్రాకారాలను కూల్చివేసే దేవుని శక్తియందు యెరికోచుట్టు ప్రదక్షిణం చేసినవారు నమ్మారు. మినహాయింపులు ఉంటాయి. దేవుడు ఆజ్ఞాపించి, తన కార్యానికి పూనుకొనేలా మానవ విశ్వాసాన్ని కోరగా, కోరిన ఫలితాలను అది సఫలం చేస్తుంది. తన యింటివారి రక్షణకు నోవహు ఓడను నిర్మించడం యిలాటి ఉదాహరణయై ఉంది (హెబ్రీ. 11:7).

(6) దేవుడు ఆ వాగ్దానాన్ని ఎలా నెరవేర్చుతాడో ఒకనికి తెలియకపోయినా, దేవుడు తన వాగ్దానాన్ని నెరవేర్చుతాడని విశ్వాసం అంగీకరిస్తుంది. ఉదాహరణకు, ఎవనినుండి దేవుడు బహు జనులుగా చేస్తానని వాగ్దానం చేశాడో, అబ్రాహాము ఆ కుమారుని బలియర్పించడానికి యిష్టపడ్డాడు (హెబ్రీ. 11:17-19). దేవుడు దానిని ఎలా జరిగిస్తాడో అతనికి తెలియదు, కాని దేవుడు దాన్ని జరిగిస్తాడని అతడు నమ్మాడు. దేవుడు తన వాగ్దానాన్ని నెరవేర్చుతాడన్న విశ్వాసంతో దేవుని ఆజ్ఞకు అతడు లోబడ్డాడు.

(7) గుడ్డి విధేయతయనే సూత్రాన్ని దాటి విశ్వాసం వెళ్లుతుంది. కోరినదాన్ని నరుడు చేసినట్టయితే, తాను వాగ్దానం చేసింది దేవుడు చేస్తాడనే నమ్మిక దేవునియందు ఉంచాలని విశ్వాసం కోరుతుంది.

విశ్వాసం లేకుండ దేవునికి యిష్టుడైయుండడం అసాధ్యం (హెబ్రీ. 11:6). తన కిష్టులైన వారియందు దేవుడు కోరే విశ్వాసం కార్యాన్ని జరిగిస్తుంది. ఎందుకంటే విశ్వాసమున్నవాడు, తాను వాగ్దానం చేసింది దేవుడు నెరవేర్చుతాడని నమ్ముతాడు.

దేవునియందలి విశ్వాసమంటే – దేవుడు ఉన్నాడని అంగీకరించే దానికంటే అధికమైనదై ఉంటుంది. దేవుని చిత్తాన్ని అనుసరించేవానికి ఆయన ఫలితమిస్తాడని అతడు నమ్మకముంచుతాడు (హెబ్రీ. 11:6). తన చర్యకు దేవుడు ఫలితమిస్తాడని ఒకడు గ్రహించకపోతే, ఫలితం యిచ్చేటట్లు దేవునియందలి విశ్వాసంతో కార్యాన్ని జరిగించలేడు. వాగ్దానానికి ఒకడు విధేయుడు కాలేడుగాని,

ఆయన వాగ్దానం చేసిన దానిని అతడు పొందునట్టు దేవునియందలి విశ్వాసంతో అతడు కార్యం జరిగించగలడు.

గుడ్డి విశ్వాసం కంటె, వ్యర్థమైన కర్మకాండ కంటె బాప్తిస్మం అధికమైనదని చెప్పడానికి, పట్టికలో (పేజీ 123) సూచించబడ్డ అయిదింటిలో ఒకటిగా బాప్తిస్మం పేర్కొనబడింది. దేవునిచే వాగ్దానం చేయబడిన దీవెనలను స్వీకరించడానికి బాప్తిస్మం విశ్వాసం యొక్క చర్యయై ఉంది. కానీ అది విశ్వాసం లేని చర్య కాదు, గుడ్డి విశ్వాసం కాదు, ఫలితం పొందడానికి చర్యను ప్రోత్సహించు విశ్వాసం కాదు. బాప్తిస్మం గుడ్డి విశ్వాసం కంటె అధికమైనదని పౌలు బాప్తిస్మమును గూర్చి చర్చించినవి వివరిస్తున్నాయని తరువాత చూద్దాం.

దేవుడు వాగ్దానం చేసిన దీవెనలు పొందడానికి అవసరమైన విశ్వాస క్రియగా బాప్తిస్మం సరిపోతుంది, ఆయన వాగ్దానం చేసిన దీవెనను సంపాదించడానికి కాదు. బాప్తిస్మానికిని, పాపక్షమాపణకును మధ్య తార్కిక సంబంధమేమీ ఊహించలేనప్పటికినీ, ప్రభురాత్రి భోజనంలో ఉన్నట్టు, బాప్తిస్మానికిని, యేసుయొక్క విమోచనా కార్యానికిని సంబంధమున్నట్టు గ్రహింపు కావాలి. ప్రభురాత్రి భోజనంలో పులియని రొట్టెను తిని పాత్రలోనిది త్రాగునప్పుడు, ఆత్మసంబంధమైన భావంలో యేసు యొక్క శరీరంలోను, రక్తంలోను పాలుపొందుతాడు (1 కొరింథీ. 10:16; 11:23-26). అప్పగింపబడిన క్రమమైన ఉపదేశానికి ఒకడు హృదయ పూర్వకంగా లోబడినప్పుడు, బాప్తిస్మమందు ఒకడు యేసుయొక్క మరణం, సమాధి, పునరుత్థానాలలో పాలుపొందుతాడు (రోమా 6:4-6, 17, 18; కొలస్సీ. 2:12). అలాటి గ్రహింపు లేనప్పుడు, ప్రభురాత్రి భోజనంగాని, బాప్తిస్మంగాని వ్యర్థమైన మతకర్మ యొక్క గుడ్డి విధేయతయౌతాయి.

బాప్తిస్మంలో పాపాలు క్షమించగల అంతర్గత శక్తి ఏమీలేదు. దీనికి అర్థమేమంటే, బాప్తిస్మానికి లోబడేవాడు, ఏదో సాధించగలనన్న తన సామర్థ్యమందు విశ్వాసం ఉంచకుండ, తనకు బాప్తిస్మమిచ్చే వానియందు ఉంచకుండ, నీటియందు కాక, తన పాపక్షమాపణ కొరకు యేసు రక్తమందు విశ్వాసముంచాలి (అపొ. 2:38). యేసు రక్తానికి, పాపక్షమాపణకు, బాప్తిస్మానికి దేవుడు ఏర్పరచిన సంబంధాన్ని బాప్తిస్మం పొందే సమయంలో ఒకడు గ్రహించక ఉన్నట్టయితే, ఒక వ్యక్తికి రక్షింపబడే విశ్వాసం ఉండే అవకాశంలేదు. శుద్ధికరించు యేసు రక్తమందలి విశ్వాసంనుండి బాప్తిస్మాన్ని వేరుచేసే ఉపదేశం, యేసు రక్తమందలి విశ్వాసంలేని బాప్తిస్మం వ్యర్థమైన మత కర్మగా చేయబడుతుంది.

కొన్ని కార్యాలు తమలో తామే తప్పైయుంటాయి (ఉదా: వ్యభిచారం), మరికొన్ని ఉద్దేశానికి సంబంధించినదాన్ని ఆధారం చేసికొని తప్పైనా, రైటైనా అయ్యుంటాయి (ఉదా, ఒక మనిషి స్త్రీని చూచినట్టు). బాప్తిస్మమనే కార్యంలో తప్పుగాని, రైటుగాని చేసేది అందులో ఏమీలేదు. గనుక, ఆ కార్యానికి సంబంధించిన విశ్వాసాన్ని, ఉద్దేశాన్ని, అనుసరించి అది అంగీకారమో, అనంగీకారమో ఔతుంది.